RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 324 పేజీలు - 08 బుధవారం 15 అక్టోబర్ 2025

## ముందే కాడి పారేసిన బీజేపీ



**జూబ్లీహిల్స్ అభ్యర్థిని ఖరారు చేయని జాతీయ పార్టీ**

**నియోజకవర్గంవైపు కన్నెత్తి చూడని కేంద్ర మంత్రులు**

**పట్టనట్టు వ్యవహరిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు**

**అంటీముట్టనట్టుగా ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు**

**కాంగ్రెస్ గెలుపుకోసమేనని రాజాసింగ్ విమర్శలు**

**ఏ పార్టీని గెలిపిస్తున్నారంటూ కిషన్‌రెడ్డిపై ఆరోపణలు**


**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబరు14:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల ప్రక్రియ జరుగుతున్నది. ఆనవాయితీని అనుసరించి బీఆర్ఎస్ మాగంటి సునీతా గోపీనాథ్‌కు టిక్కెట్ ఇవ్వగా, కాంగ్రెస్ కనీస కనికరం లేకుండా అభ్యర్థిని బరిలో నిలిపింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బాధితులు నామినేషన్ వేసేందుకు సిద్ధమవుతున్నారు. కానీ బీజేపీ మాత్రం ఎక్కడా రంగంలో కనిపించడం లేదు. ఇప్పటివరకు అభ్యర్థిని ప్రకటించలేదు. ఎన్నికల ప్రచారం ఊసే లేదు. రాష్ట్ర అధ్యక్షుడు తనకేం పట్టనట్టు వ్యవహరిస్తు ఒడగా.. సికింద్రాబాద్ ఎంపీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తన పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న ఉపఎన్నికవైపే కన్నెత్తి చూడటం లేదు.

# బానకచర్ల విషయంలో ఏపీని నిలువరించండి

**బానకచర్లపై పోలవరం - బనకచర్ల లింకు ప్రాజెక్టు విషయంలో లేఖ రాసిన తెలంగాణ**

**బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు లేఖలో వెల్లడి**

**టెండర్, భూసేకరణ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని విజ్ఞప్తి**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్14:**

పోలవరం – బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు జల శక్తి కార్యదర్శికి రాష్ట్ర నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ రాశారు. మిగతా 2లో...




## పాస్‌వర్డ్ మర్చిపోయాను అంటే కుదరదు..

**తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు: ఐక్లౌడ్ పాస్‌వర్డ్ ఇవ్వాల్సిందే.. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు ఆదేశం**

**సిట్ పిలిచినప్పుడు ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో పాస్‌వర్డ్ రీసెట్ చేయాలని సూచన**

**ప్రభాకర్ రావు దర్యాప్తునకు సహకరించడం లేదని కోర్టుకు తెలిపిన తెలంగాణ ప్రభుత్వం**

**తదుపరి విచారణ వరకు ప్రభాకర్ రావు అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కొనసాగింపు**




## ఇది దళితుల సమస్య..

**ఐపీఎస్ పూరన్ కుమార్ మృతిపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు**

**ఆత్మహత్య చేసుకున్న ఐపీఎస్ పూరన్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన రాహుల్ గాంధీ**

**ప్రణాళికాబద్ధంగా ఆయన కెరీర్‌ను దెబ్బతీశారని విమర్శ**

**ఇది కుటుంబ సమస్య కాదు, దళితుల సమస్య అని వ్యాఖ్య**

**ప్రధాని మోదీ, సీఎం సైనీ వెంటనే స్పందించాలని డిమాండ్**

# విశాఖకు గూగుల్ డేటా సెంటర్



**సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి**

**ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్14:**

ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం. ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నాం. సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి. మిగతా 2లో...



## సుప్రీంలో అనుకూల తీర్పు రావచ్చు

**హైకోర్టు తీర్పు తమకు నిరాశ కలిగించింది**

**ఎస్ఎల్‌పి విచారణ రేపు వచ్చే ఛాన్స్**

**మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్14:** పాత పద్ధతిలోనే ఎన్నికలు వెళ్లాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు బాధాకరమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఎల్‌పీ గురువారం నాడు విచారణకు వస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. సుప్రీం కోర్టులో తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు అన్ని పార్టీలు మద్దతిచ్చాయని, ఇప్పుడు మాట మారుస్తున్నాయని అన్నారు మిగతా 2లో...

## ప్రధాని మోదీ హయాంలో జీరో టెర్రరిజం పాలసీ



**భారత్ ను కాపాడే బలమైన కవచం ఎన్ఎస్‌జీ హబ్ : అమిత్ షా**

**హర్యానాలోని మానేసర్‌లో ఎన్ఎస్‌జీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**కమాండోల కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రానికి శంకుస్థాపన**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్14:** ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలకు వ్యతిరేకంగా నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) దేశానికి ఒక బలమైన రక్షణ కవచంలా పనిచేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారు. హర్యానాలోని మానేసర్‌లో మంగళవారం జరిగిన ఎన్ఎస్‌జీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన భద్రతా సిబ్బందికి ఆయన నివాళు లర్పించారు. మిగతా 2లో...

## అగ్రనేత మల్లోజుల లొంగుబాటు

**మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ..**

**పోలీసులకు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు వేణుగోపాల్ రావు**

**ఆయనతో పాటు మరో 60 మంది కూడా లొంగుబాటు**

**మహారాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసుల ఎదుట హాజరు**

**పార్టీ విధానాలతో విభేదాల వల్లే ఈ నిర్ణయమని సమాచారం**

**దివంగత నేత కిషన్‌జీకి వేణుగోపాల్ స్వయానా సోదరుడు**




## మాగంటి సునీతకు బిఫామ్ అందించిన కెసిఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబరు14:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాగంటి సునీతా గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరఫున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు. మాగంటి సునీతా గోపీనాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, మిగతా 2లో...


# ఇది దళితుల సమస్య..

## ఐపీఎస్ పూరన్ కుమార్ మృతిపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్14:** ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ మృతి వెనుక ప్రభుత్వ వివక్ష ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. హర్యానాలో పూరన్ కుమార్ నివాసానికి వెళ్లిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూరన్ కుమార్ మరణం కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన విషయం కాదని, ఇది దళితుల సమస్య అని వ్యాఖ్యానించారు.ప్రభుత్వం ఆయనపై ప్రణాళికాబద్ధంగా వివక్ష చూపిందని, ఆయన మనోధైర్యాన్ని దెబ్బతీసి కెరీర్‌ను నాశనం చేసిందని రాహుల్ ఆరోపించారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, నిష్పక్షపాత విచారణ జరిపించడంలో సీఎం సైనీ పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు.చనిపోయిన తర్వాత కూడా తన భర్తకు సరైన గౌరవం దక్కలేదని పూరన్ కుమార్ భార్య తనతో చెప్పినట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. ఈ ఘటనపై ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఈ నెల 7న తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాజకీయంగా దుమారం రేగుతోంది.

# అగ్రనేత మల్లోజుల లొంగుబాటు

## మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ..



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్14:** మావోయిస్టు పార్టీకి అత్యంత కీలకమైన కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరోలో సభ్యుడిగా ఉన్న అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన తన అనుచరులు 60 మందితో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమానికి ఊహించని షాక్‌గా విశ్లేషకులు భావిస్తున్నారు.గత కొంతకాలంగా పార్టీ అనుసరిస్తున్న విధానాలతో వేణుగోపాల్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవోద్యమాన్ని విజయవంతం చేయాలంటే ప్రజల్లోకి బహిరంగంగా వెళ్లడమే సరైన మార్గమని ఆయన భావించినట్లు సమాచారం. ఇదే విషయంపై పార్టీకి ఆయన రాసిన ఓ లేఖ తీవ్ర కలకలం రేపింది. కొన్ని రోజుల క్రితం, దివంగత మావోయిస్టు నేత, తన సోదరుడైన మల్లోజుల కోటేశ్వరరావు (కిషన్‌జీ) పేరుతో రాసిన మరో లేఖలో కూడా ఆయన తన అసంతృప్తిని వెళ్లగక్కినట్లు తెలిసింది.ఈ నేపథ్యంలోనే తాను పార్టీ నుంచి శాశ్వతంగా వైదొలగుతున్నట్లు వేణుగోపాల్ ప్రకటించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల పార్టీలో ఇకపై కొనసాగలేనని స్పష్టం చేస్తూ ఆయన మావోయిస్టు పార్టీని వీడారు. ఈ ప్రకటన చేసిన కొన్ని రోజులకే, తన అనుచరులతో కలిసి గడ్చిరోలి పోలీసుల ఎదుట ఆయన లొంగిపోవడం గమనార్హం. ఆయన లొంగుబాటుకు దారితీసిన కచ్చితమైన కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# మాగంటి సునీతకు బిఫామ్ అందించిన కెసిఆర్

(మొదటి పేజి తరువాయి)



అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరులు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది. ఈ సందర్భంగా కెసిఆర్ వారిని ఆశీర్వదించారు.

# బానకచర్ల విషయంలో ఏపీని నిలువరించండి

(మొదటి పేజి తరువాయి)

. బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు ఆ లేఖలో ఆయన గుర్తు చేశారు.డీపీఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా, నిబంధనలు మరియు విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరారు.ఈ విషయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే కేంద్ర జల సంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు లేఖ రాసింది. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. పోలవరం - బనకచర్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా నిలువరించాలని, టెండర్ ప్రక్రియ మరియు భూసేకరణ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని కోరారు.

# పాస్‌వర్డ్ మర్చిపోయాను అంటే కుదరదు..


## తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు: ఐక్లౌడ్ పాస్‌వర్డ్ ఇవ్వాల్సిందే..

## ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు ఆదేశం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్14:** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయన తన ఐక్లౌడ్ సహా ఇతర క్లౌడ్ ఖాతాల ఐడీ, పాస్‌వర్డ్‌లను ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) తప్పనిసరిగా అందించాలని మంగళవారం స్పష్టం చేసింది. ఈ కేసులో ఆయన అరెస్ట్‌పై మధ్యంతర రక్షణను పొడిగిస్తూనే, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ఆదేశించింది.తాను తన ఐక్లౌడ్ ఖాతా పాస్‌వర్డ్‌ను మర్చిపోయానని, అది చాలా పాతదని ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం, సిట్ ఎప్పుడు పిలిచినా ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో పాస్‌వర్డ్‌ను రీసెట్ చేసి, యాక్టివేట్ చేయాలని ఆదేశించింది. విచారణ బృందానికి అవసరమైన పూర్తి సమాచారాన్ని అందించాలని స్పష్టం చేసింది.విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ప్రభాకర్ రావు దర్యాప్తునకు సహకరించకపోవడం వల్ల కేసులో పురోగతి లేదని తెలిపారు. ఆయన తన డివైజ్‌లను ఫార్మాట్ చేసి కీలకమైన ఎలక్ట్రానిక్ ఆధారాలను నాశనం చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ఈ ఆరోపణలను ప్రభాకర్ రావు తరఫు న్యాయవాది డి.ఎస్. నాయుడు ఖండించారు. తన క్లయింట్ వ్యక్తిగత ఐక్లౌడ్ పాస్‌వర్డ్ మినహా అడిగిన అన్ని వివరాలనూ సిట్‌కు ఇచ్చారని, ఇప్పటికే 11 సార్లు విచారణకు హాజరై 18 గంటల పాటు ప్రశ్నలకు సమాధానమిచ్చారని తెలిపారు. భద్రతా నిబంధనల ప్రకారమే డిపార్ట్‌మెంట్ కంప్యూటర్ నిపుణులు డేటాను తొలగించారని, అందులో తన క్లయింట్ పాత్ర లేదని వివరించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభాకర్ రావు నేతృత్వంలోని ప్రత్యేక బృందం ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, జర్నలిస్టులు, చివరికి న్యాయమూర్తుల ఫోన్లను కూడా అక్రమంగా ట్యాపింగ్ చేసిందన్నది ప్రధాన ఆరోపణ. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేసి అమెరికా వెళ్లారు. ఈ కేసు వెలుగులోకి రావడంతో ఆయన పేరు నిందితుల జాబితాలో చేరింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో జూన్ 8న భారత్‌కు తిరిగి వచ్చి విచారణను ఎదుర్కొంటున్నారు.

# విశాఖకు గూగుల్ డేటా సెంటర్

(మొదటి పేజి తరువాయి)



సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చాం. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం.

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధానితో పాటు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ రంగాన్ని ప్రోత్సహించా. ఐటీతో చాలా కాలంగా అనుసంధానమై ఉన్నా. రియల్‌టైమ్ డేటా, హిస్టారికల్ డేటా సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గరచేసేలా ప్రయత్నిస్తాం అని చంద్రబాబు అన్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ మద్దతుతో ఇది సాధ్యం అయ్యిందన్నారు. తాను చూసిన ప్రధాన మంత్రులలో మోదీ ప్రత్యేకమన్నారు. విజినరీ, ఆలోచన తీరు, నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ఎవరూ అందుకోలేరని కొనియాడారు. ప్రధాని సారథ్యంలో 2047 కంటే ముందుగానే భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారం అందించారన్నారు. విశాఖపట్నానికి గూగుల్ రావడంతో విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. గూగుల్ డాటా సెంటర్‌కు అన్ని విధాల ఏపీ ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అనేక మార్పులు వస్తాయని... పలు కంపెనీలు గూగుల్ బాటలో పయనించే అవకాశం ఉందన్నారు. నైతిక విలువలతో కూడిన ఏఐ టెక్నాలజీ అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలు అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందంజలో ఉందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను 2047నాటికి సగర్వంగా నిలబెట్టాలన్న కల సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికత ప్రపంచాన్నే మార్చేస్తోందని మరో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. నైపుణ్యం ఉన్న యువతకు మరిన్ని అవకాశాలు రాబోతున్నాయన్నారు.

# వికసిత భారత్ లక్ష్యాలకు తార్కాణం

## సుందర్ పిచాయ్‌కు మోడీ అభినందనలు



విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై మోదీతో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పిచాయ్ చేసిన పోస్ట్‌కు ప్రధాని బదులిచ్చారు. గిగా సెంటర్ ఏర్పాటు వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. ఈ ఏఐ హబ్ బలమైన శక్తిగా పనిచేస్తుంది. దీనిద్వారా ప్రజలందరికీ కృత్రిమ మేధ అందుబాటులోకి రానుంది. మన డిజిటల్ ఎకానమీకి మరింత ఊపునిస్తుంది. గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత స్థానం మరింత సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. దీనికి ముందు పిచాయ్ స్పందిస్తూ.. విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచు కునేందుకు ప్రధానితో మాట్లాడానని, ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఇదొక చిరస్మరణీయమైన రోజు. విశాఖలో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణం కోసం గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, ఏఐ విప్లవంలో భాగం కావడం గర్వంగా ఉంది. ఈ పెట్టుబడులు హెల్త్‌కేర్, వ్యవసాయం, లాజిస్టిక్స్, ఫైనాన్స్ వంటి రంగాల్లో వేగవంతమైన ఏఐ ఆధారిత పరిష్కారాల కోసం తగిన వ్యవస్థను సృష్టిస్తుంది. సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో తగిన తోడ్పాటు లభిస్తుందని గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. దిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లో ఈ కంపెనీకి ఇదే అతిపెద్ద పెట్టుబడి కావడం విశేషం.

# సుప్రీంలో అనుకూల తీర్పు రావచ్చు

(మొదటి పేజి తరువాయి)

. ఇదిలావుంటే బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఈ నెల 9వ తేదీన హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో ఈ ఎస్ఎల్‌పీ పిటిషన్ వేసింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి విధిస్తున్నట్లు రాజ్యాంగంలో ఎక్కడా నిబంధనలు లేవని ఎస్ఎల్‌పీలో తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సుప్రీంకోర్టు మాత్రమే దాన్నో మార్గదర్శక సూత్రంగా నిర్దేశించిందనీ పిటిషన్ లో పేర్కొంది. ప్రత్యేక సందర్భాల్లో రిజర్వేషన్లు కల్పించవచ్చని ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎంతమేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంపై సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం తెలంగాణలో జరిగిందని.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే 2024-25లో రాష్ట్ర జనాభాలో 56.33శాతం మంది బీసీలు ఉన్నారని తెలిపింది. రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు సమర్థించిందని పేర్కొంది. తమిళనాడు గవర్నర్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రస్తావించింది. ప్రభుత్వం శాసనసభలో ఆమోదించి పంపిన బిల్లులకు మూడు నెలల్లోపు గవర్నర్ ,రాష్ట్రపతి ఆమోదం తెలుపకపోతే వాటికి ఆమోదముద్ర వేసినట్లుగానే భావించాల్సి ఉంటుందని.. ఈ విషయాలను పరిగణలోకి తీసుకోవాలంటూ పిటిషన్ లో పేర్కొంది. న్యాయం తమవైపు ఉందని మహేశ్ గౌడ్ అన్నారు. సుప్రీంలో తప్పకుండా అనుకూల తీర్పు వస్తుందని అన్నారు.

# ప్రధాని మోదీ హయాంలో జీరో టెర్రరిజం పాలసీ

(మొదటి పేజి తరువాయి)




ఈ కార్యక్రమంలో అమిత్ షా కీలక ప్రకటన చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఎన్ఎస్‌జీ కొత్త హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ముంబై, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, అహ్మదాబాద్, జమ్మూలలో హబ్‌లు ఉండగా, అయోధ్యతో వాటి సంఖ్య ఏడుకు చేరుకుంటుందని వివరించారు. దీనివల్ల ఉగ్రవాద ముప్పును వేగంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు.అక్షరధామ్ ఆలయంపై దాడి, 26/11 ముంబై దాడులు, పలు బందీల విముక్తి ఆపరేషన్ల వంటి క్లిష్టమైన సమయాల్లో ఎన్ఎస్‌జీ చూపిన ధైర్యసాహసాలను ఆయన గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం 'జీరో టెర్రరిజం' విధానాన్ని అనుసరిస్తోందని అమిత్ షా స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు 2019 నుంచి యూఏపీఏ, ఎన్ఐఏ చట్టాలకు సవరణలు, టెర్రర్ ఫండింగ్‌ను అరికట్టేందుకు ఈడీ, పీఎంఎల్ఏకు అధికారాలు, పీఎఫ్ఐపై నిషేధం వంటి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఆర్టికల్ 370 రద్దు వంటి చర్యలతో ఉగ్రవాదుల వెన్ను విరిచామని ఆయన పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్', 'ఆపరేషన్ మహాదేవ్' వంటి ప్రత్యేక ఆపరేషన్ల ద్వారా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని, ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ పర్యటనలో భాగంగా, రూ. 141 కోట్ల వ్యయంతో 8 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ప్రత్యేక శిక్షణా కేంద్రానికి అమిత్ షా శంకుస్థాపన చేశారు. ఇది కమాండోలకు అత్యాధునిక శిక్షణ అందించనుందని తెలిపారు. అలాగే, 2019 నుంచి సీఏపీఎఫ్ సిబ్బంది 6.50 కోట్ల మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడ్డారని ఆయన కొనియాడారు.

# ఆరోగ్య సంరక్షణకు ఆహార నియమాలు పాటించాలి

- ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 14:** నేటి పరిస్థితుల్లో ఆరోగ్య సంరక్షణ కొరకు ఆహార నియమాలు పాటించాలని మహబూబాబాద్ జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండలో మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో 4వ రోజు ప్రత్యేక శిధిరంలో భాగంగా మంగళవారం ఉదయం శారీరక వ్యాయామ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దుబ్బ తండాలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్, మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ఒ. స్రవంతి లు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో ఆహార నియమాలు పాటించాలని, ఆరోగ్యమే అసలైన సంపదని, యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలంటే శారీరక, మానసిక ఆరోగ్యం కలిగి ఉండాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని, పరిశుభ్రత, నీటి సంరక్షణ, మరియు వ్యాధుల వ్యాప్తి మరియు నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మితాహారం, వ్యాయామంతో శరీరం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో ఉండాలని, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని,మంచి ఆరోగ్యానికి ఆహార అలవాట్లే ప్రధానమని,ఆహార అలవాట్లు,ప్రతి రోజు వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. షుగర్, బరువు, హిమోగ్లోబిన్, బీపీ, మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. డాక్టర్లు ప్రజలకు ఆరోగ్య రక్షణకు సంబంధించిన సలహాలు ఇవ్వడమే కాకుండా సమతుల్య ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, శుభ్రమైన నీరు త్రాగడం వంటి అలవాట్లను అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రజిని, ఏఎన్ఎం శ్రీలత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, త్రిష, నవ్య, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 75 కేజీల బియ్యం అందజేత



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 14:** తొర్రూరు మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన మంగళపెల్లి బాలాజీ తండ్రి మంగళ పెల్లి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మున్సిపాలిటీ 4వార్డు మాజీ కౌన్సిలర్ యమున జంపన్న పేర్ల ల ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం చెప్పి 75 కేజీల బియ్యంను పంపిణీ చేశారు. 6వ వార్డు అధ్యక్షుడు రాయిశెట్టి వెంకన్న ,జై సింగ్,పట్టణ ఉపాధ్యక్షుడు రాయి శెట్టి ఉపేందర్,మాజీ ఎంపీటీసీ ఆశయ్య, స్వామి,రిటైర్డ్ సిఐ రామస్వామి,అర్వపల్లి, ఎల్లయ్య ,చంద్రయ్య, సుధాకర్, దయాకర్ పాల్గొన్నారు.

# తొర్రూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 14:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో మంగళవారం క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ లో బియ్యం నిత్యవసర సరుకులు, ఖానాపురం పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, పలకలు, బలపాలు, వాటర్ బాటిల్ లు, కుమ్మరి కుంట్ల పాఠశాలలో బ్యాగ్స్, ఆల్ ఇన్ వన్ పుస్తకాలు, హమాలి కూలీలకు టీ షర్ట్ లు పంపిణీ చేశారు. అంబేద్కర్ క్రాస్ రోడ్డులో అన్న ప్రసాద వితరణ, ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నప్రసాద,మందుల పంపిణీ చేసి డాక్టర్లను సన్మానం చేశారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రామ నరసయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రతినిధుల జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ జిఎంటి కోఆర్డినేటర్ లయన్ వెంకటరెడ్డి,లయన్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న, ఆర్ సి దామెర సరేష్, జెడ్ సి చిదిరాల నవీన్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్,క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, వేముల రమేష్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కర్ణాకర్ రెడ్డి పరామర్శ



**తొలి అక్షరం/గణపురం:** మండలంలోని నగరంపల్లి గ్రామంలో మేకల సలేంద్రం అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు రూ. 3000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి వెంట తొట్ల రాజగోల్ల, జాలిగాపు రవి, శ్రీ పెల్లి రమణా చారి, ఈడబోయిన గట్టయ్య, వెంగళ బుచ్చయ్య, మంగ గోపాల్, మంగరాజు సమ్మయ్య, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# వేంశెట్టి భాగ్యలక్ష్మి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి దయాకర్ రావు

- మృతుల కుటుంబాల పరామర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 14:** మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన తొర్రూరు పట్టణ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామగిరి నవీన్ తల్లి , అలాగే శ్రీరామ ప్రింటర్స్ యజమాని రాము మాతృమూర్తి వేమిశెట్టి భాగ్యలక్ష్మి మరియు బయన వెంకట రామ నరసయ్య వివిధ కారణాలతో పరమపదించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారిని అన్ని విధాలుగా అండగా ఉంటానని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు హామీఇచ్చారు. వీరి వెంట 14 వ వార్డు మాజీ కౌన్సిలర్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, తొరూర్ మండల మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మాజీ జెడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, కాలూ నాయక్ ధరావత్ జై సింగ్, కర్నే నాగరాజు, దామోదర్ రెడ్డి,మెకానిక్ రాజు, పేర్ల జంపా ,,దుంపల వేణు, పార్టీ నాయకులు వారి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వెంకటమ్మ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేతలు

- 25 కేజీల బియ్యం అందజేత
- రాజకీయాలను దాటి ఐక్యంగా నిలిచిన నాయకులు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 14:** నెల్లికుదుర్ మండలం కేంద్రంలోని సీతారాంపురం గ్రామంలో ఇటీవలి కాలంలో మృతి చెందిన లింగంపల్లి వెంకటమ్మ కుటుంబాన్ని బీజేపీ నాయకులు ప్రత్యక్షంగా పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆప్యాయంగా మాట్లాడి మానవతా విలువలకు నిలువెత్తు అర్థం చెబుతూ ముందడుగు వేశారు. బాధను పంచుకునే సూచకంగా 25 కిలోల బియ్యం అందజేయడం అక్కడి జనాన్ని ముద్దుపెట్టుకుంది. పరామర్శ కార్యక్రమంలో బీజేపీ మండల వైస్ ప్రెసిడెంట్ కుక్కల ఐలయ్య, గ్రామ బూత్ అధ్యక్షుడు వేల్పుల సందీప్, భూక్య రవి, సీనియర్ నాయకులు తాడూరి శ్రీను, బేతు ఉప్పలయ్య పాల్గొన్నారు. సామాజిక బాధ్యతను పంచుకునేందుకు బీఆర్ఎస్ మాజీ వార్డ్ సభ్యుడు బొమ్మరబోయిన ఉప్పలయ్య, పవన్, కాంగ్రెస్ సీనియర్ నేత రాపాక ఐలయ్య కూడా హాజరై తమ సానుభూతిని వ్యక్తం చేశారు.

# బడి మనదే -బడి బాధ్యత మనదే ఇనుగుర్తి స్కూల్ రూపురేఖలు మార్చుదాం

- కాలంతో పోటీ: ఆ గంట మన బడి భవితవ్యం!
- ఇంటికో వంద' కాదు, అది మన బడిపై మమకారం!
- నూతన సారథ్యం: బడి భవితకు కొత్త దిశానిర్దేశం
- అక్టోబర్ 16 ఉదయం ఎనిమిది గంటలకు రండి.. చరిత్రను లిఖించండి!






**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 14:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని శిథిలమైన విద్యా దేవాలయానికి పునర్జన్మబీ అక్టోబర్ 16న ఇనుగుర్తి ప్రజల చారిత్రక సమ్మేళనంఇనుగుర్తి మన ఊరు-మన బడి స్ఫూర్తికి జీవం పోస్తూ, ఇనుగుర్తి గ్రామస్తులు సరికొత్త చరిత్రకు తెర తీయబోతున్నారు! ఎందరో మేధావులను, ఉన్నత వ్యక్తులను సమాజానికి అందించిన తమ చారిత్రక జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలు శిథిలావస్థకు చేరడం చూసి చలించిపోయిన గ్రామ ప్రజలు, వాటికి పునర్జన్మ ఇవ్వడానికి నడుం బిగించారు. అక్టోబర్ 16, 2025, గురువారం ఉదయం 8 గంటలకు పాఠశాల ప్రాంగణంలో జరగబోయే విస్తృత స్థాయి సమావేశానికి హాజరై, తమ బిడ్డల భవిష్యత్తు కోసం ఆ గంట సమయాన్ని త్యాగం చేయాలని ఉద్వేగభరితంగా పిలుపునిచ్చారు. "బడి మనదే - బడి బాధ్యత మనదే" అనే నినాదంతో, కేవలం ప్రభుత్వాల కోసం ఎదురుచూడకుండా, స్వతహాగా తమ విద్యా వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు ఇనుగుర్తి గ్రామస్తులు చేస్తున్న ఈ కృషి ఇప్పుడు అందరికీ ఆదర్శంగా నిలవనుంది. ప్రతి ఇంట్లో విద్యా వెలుగులు నింపిన ఈ బడిని కాపాడుకోకపోతే, చరిత్ర మనల్ని ప్రశ్నిస్తుందనే గంభీరమైన ఆలోచనతో ఈ మహాసభకు సన్నాహాలు జరుగుతున్నాయి. **'ఇంటికో వంద' కాదు, అది మన బడిపై మమకారం!** పాఠశాలను కార్పొరేట్ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు అవసరమయ్యే నిధుల కోసం 'ఇంటికో వంద - బడికి చంద' పేరిట కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ రూ. 100 కేవలం విరాళం కాదు, అది తమ బడిపై ఇనుగుర్తి ప్రజలు చూపించే మమకారం, తమ బిడ్డల భవిష్యత్తుకు వేసే పునాదిగా భావించాలని నిర్వాహకులు కోరారు. సేకరించిన నిధులతో త్రాగునీరు, సురక్షితమైన టాయిలెట్లు, డిజిటల్ తరగతులు వంటి 12 రకాల మౌలిక వసతులు కల్పించనున్నారు. నూతన సారథ్యం: బడి భవితకు కొత్త దిశానిర్దేశం పాఠశాల అభివృద్ధి పనులు, నిధుల వినియోగం పూర్తిగా పారదర్శకంగా జరిగేం దుకు, గ్రామ పెద్దలు, యువకులు, పూర్వ విద్యార్థులతో కూడిన అత్యంత నిబద్ధత గల గ్రామ విద్యాబి, వృద్ధి కమిటీని ఈ సమావేశంలోనే ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలోనే ఇకపై ఇనుగుర్తి బడి నూతన శకంలోకి అడుగుపెట్టనుంది. **అక్టోబర్ 16 ఉదయం 8 గంటలు: రండి.. చరిత్రను లిఖించండి!** గ్రామంలోని ప్రతి ఇల్లు, ప్రతి వ్యక్తి తప్పనిసరిగా హాజరు కావాల్సిన అత్యంత ముఖ్యమైన సమావేశం ఇది. విద్యాభిమానులు, పూర్వ విద్యార్థులు, యువత తమ విలువైన సలహాలు, సూచనలు ఇవ్వడం ద్వారా బడి పునర్నిర్మాణ ప్రణాళికలో భాగస్వాములు కావాలి. తమ బిడ్డల భవిష్యత్తు కోసం కేటాయించే ఆ ఒక్క గంట, ఇనుగుర్తి చరిత్రను తిరగరాస్తుందని నిర్వాహకులు ఉద్ఘాటించారు.

# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 14 :** ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో విజయ హెచ్చరించారు మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంతో పాటు పెద్ద ముప్పారం లోని ఎస్సీ వరుసతి గృహాన్ని అకస్మికంగా ఆమె తనిఖీ చేశారు ఈ సందర్భంగా సిబ్బంది విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన మెనూ ప్రకారం మాత్రమే ఆహారంను అందించాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. వార్డెన్లు అందుబాటులో ఉండి విద్యార్థుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఏషిపోయిన వెంకన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 14 :** ఇటీవల మండల కేంద్రంతోపాటు రామజపురం గ్రామంలో మృతి చెందిన కుటుంబ లను మంగళవారం ప్రభుత్వపరంగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బట్టు నాయకులు మధుకర్ రెడ్డి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధుల నివారణ

- పశువుల వ్యాధి నిరోధక టీకాలు: డాక్టర్ రాజశేఖర్



**పెద్దవంగర అక్టోబర్ 14 తొలి అక్షరం:** మండలంలోని అన్ని గ్రామాలలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం 15 అక్టోబర్ 20వ తారీకు నుండి నెల రోజులపాటు నిర్వహించబడును. కావున ప్రతి గ్రామంలోని రైతులందరూ నాలుగు నెలల వయసు నిండిన దూడల నుంచి మొదలుకొని, అన్ని రకాల పశువులకు గాలికుంటు టీకాలు వేయించుకోగలరని మనవి. అలాగే రైతులు, పశువులకు జ్వరాలు వస్తాయి మరియు పాలు తగ్గుతాయి అనే అపోహలకు పోకూడదు ఎందుకంటే జ్వరము మరియు పాలు తగ్గడం అనేవి తాత్కాలికమైనవే, ఒకవేళ పశువుకు టీకా వేయించకపోతే, దానికి గాలికుంటు వ్యాధి వచ్చినట్లయితే దాని యొక్క పని చేసే సామర్థ్యము పాల ఉత్పత్తి తగ్గిపోతుంది కాబట్టి ఖచ్చితంగా రైతులు గాలికుంటు టీకాలు వేయించుకోగలరు. తెలియచేసినారు

# బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి: పుప్పాల దీపక్ పటేల్



**తొలి అక్షరం/గణపురం, అక్టోబర్ 14:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని పుప్పాల దీపక్ పటేల్ డిమాండ్ చేశారు. బీసీలకు రిజర్వేషన్ ఇవ్వడం అగ్రకులాలకు మింగుడు పడడం లేదని, ఈ అంశంలో రాజకీయ పార్టీలు నిర్లక్ష్య వైఖరిఅవలంబిస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ బీసీలకు చట్టసభలో రిజర్వేషన్ విషయంలో వెనుకడుగు వేస్తోందని ఆయన తెలిపారు. ప్రతి పార్టీ లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు తమ తమ పార్టీ జెండాలు మోస్తూ అగ్రవర్ణాలను అధికారంలోకి తెస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీల ఐక్యతతో రాజ్యాధికారం వైపు ప్రయాణం సాగించాలన్న ఆలోచనతో బీసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ఇవ్వాలని పటేల్ అభిప్రాయపడ్డారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ తరపున మృతుడు గడ్డమీద యాదయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) ఆత్మకూరు మండలం, పట్టణ కేంద్రంలో అనారోగ్యం కారణంగా గడ్డమీద యాదయ్య మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5000/- ఆర్థిక సహాయం వారి కుమారునికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బిసి చందర్ గౌడ్ మరియు తాజామాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు కోర వెంకన్న,నాయకులు కోరే బిక్షపతి,గడ్డం దశరథ,కొండపల్లి అబ్బ సాయిలు,నాతి రాజు, ఎలిమినేటి ఎల్లెందర్,నాతి స్వామి,పంజాల కృష్ణమూర్తి, మాధ సత్తయ్య,ఎలగందుల లక్ష్మణ్,గజ్జోన్ లింగయ్య,ఎండి హైమత్,పంజాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ వ్యాపారులకు సవాలుగా మారిన రాజాగోపాల్ రెడ్డి నయా రూల్స్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** మునుగోడు నియోజకవర్గంలో సాయంత్రం 4 నుండి రాత్రి 9 వరకే వైన్ షాపులు ఓపెన్.కొత్త వైన్ షాపులకు టెండర్లు వేసే వారికి కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వార్నింగ్.వైన్ షాపులు ఊరి బయటే ఉండాలి, సిట్టింగ్ నడపకూడదు,బెల్ట్ షాపులకు మద్యం అమ్మకూడదు,సిండికేట్ ఉండొద్దని రూల్స్ పెట్టిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలి. ఇతర మండలానికి చెందిన వాళ్ళు అనర్హులు. మునుగోడు రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీతో సంబంధంలేదు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం బెల్టు షాపుల నిర్మూలన మహిళల సాధికారతే మా ఉద్దేశ్యం. ఈ రూల్స్ పాటించని వారు టెండర్లు వేయవద్దు నిబంధనలు అతిక్రమించి ఇబ్బందులు పడవద్దు అంటున్న మునుగోడు ప్రజల ఆశాదీపం ప్రజల ఆశాజ్యోతి అభివృద్ధి ప్రదాత శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజాగోపాల్ రెడ్డి.

## మృతదేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన తోటకూరి మహేష్ యాదవ్ ఆకస్మిత మరణించడం జరిగింది.వారి మృతదేహానికి నివాళులర్పించి అంత్యక్రియలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య.

## రాజాపేట మండల కేంద్రం నుండి ఆలేరుకు బస్సు ప్రారంభం

### - ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకీ ధన్యవాదాలు తెలిపిన రాజాపేట మండల ప్రజలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** యాదాద్రి భువనగిరి జిల్లాళ రాజాపేట మండల కేంద్రం నుండి ఆలేరు నియోజకవర్గ కేంద్రంకు ప్రత్యేక నూతన బస్సును ఏర్పాటు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలిపిన రాజాపేట మండల ప్రజలు. బస్సును ప్రారంభించిన రాజపేట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.డ్రైవర్ కండక్టర్లకు శాల్వకప్పి చిరు సన్మానం చేసిన మండల నాయకులు గ్రామస్తులు,ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.

# సౌర విద్యుత్ వినియోగంతో స్వయం సమృద్ధి లక్ష్యం

- సూర్యఘర్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సోలార్ వ్యవస్థ
- ఇనుగుర్తి సహా జిల్లాలో 22 గ్రామాల ఎంపిక
- ఒక కోటి రూపాయల ప్రోత్సాహకం గ్రామ అభివృద్ధికి
- సబ్సిడీతో ఏర్పాటు - ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం




**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 14:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం కేంద్రంలో మంగళవారం "మోడల్ సోలార్ విలేజ్ అవగాహన సదస్సు" జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పునరుత్పాదక శక్తి వినియోగాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రతి ఇంటికి సౌర విద్యుత్ వ్యవస్థను అందించడమే లక్ష్యంగా "ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన" పథకం అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.ఇందులో భాగంగా రెడ్కో అధికారులు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సౌర శక్తి వినియోగం పెరగడం ద్వారా విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని, గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయని వివరించారు. ప్రజలు సబ్సిడీతో సులభంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. ఈ సబ్సిడీల కోసం https://pmsuryaghar.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.మోడల్ సోలార్ విలేజ్ పథకంలో జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీ ఎంపిక చేసిన 22 గ్రామాల్లో ఇనుగుర్తి ఒకటని రాజేందర్ తెలిపారు. ఈ ఎంపిక చేసిన గ్రామాల్లో ఏ గ్రామం ఎక్కువ సౌర విద్యుత్ వ్యవస్థలు ఏర్పాటు చేసుకుంటే ఆ గ్రామానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా ఒక కోటి రూపాయలు అభివృద్ధి నిధులుగా మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. పీఎం సూర్యఘర్ పథకంలో ఒక కిలోవాట్‌కు రూ.30,000, రెండు కిలోవాట్లకు రూ.60,000, మూడు కిలోవాట్లు మరియు అంతకు పై కెపాసిటీకి రూ.78,000 రూపాయల వరకు సబ్సిడీ లభిస్తుందని, బ్యాంకు ఋణ సదుపాయం కూడా అందుబాటులో ఉందని తెలిపారు.భవిష్యత్తులో ప్రజలపై ఆర్థికభారం తగ్గించడానికే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కేసముద్రం విద్యుత్ శాఖ ఏడీఈ ఐలయ్య, ఏఈ రాజు నరేష్, టీజీ రెడ్కో ఫీల్డ్ ఆఫీసర్ నవీన్‌కుమార్ యాదవ్, ఇనుగుర్తి పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్, లైన్ మెన్ యశ్వంత్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి: బీఆర్ఎస్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో మంగళవారం రోజున బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గౌడ శ్రీశైలం ఏర్పాటుచేసిన సమావేశంలో తాజామాజీ ఉపసర్పంచ్ పల్లెపాటి మాధవులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు వారి ఇష్టానుసారంగా మల్లాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకే ఇండ్లను కేటాయించడం సరికాదన్నారు. యాదగిరిగుట్ట మండలంలో గ్రామాల వారిగా ప్రజలు ఎక్కువగా ఉన్న గ్రామ పంచాయతీలకు తక్కువగా ఇల్లు కేటాయించడం తక్కువ ప్రజలున్న గ్రామాలకు ఎక్కువగా ఇండ్లు కేటాయించడం ఈ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది.మా గ్రామానికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎక్కువగా ఉన్నారు.ఎక్కువ కావాలని అడిగి తెచ్చే నాయకుడు ఇందిరమ్మ కమిటీలో లేడు.కానీ ఇష్టానుసారంగా వ్యవహరించడం సరికాదు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ప్రభుత్వ పథకం రైతుబంధు,రైతు బీమా,కల్యాణ లక్ష్మి,కెసిఆర్ న్యూట్రిషన్ కిట్టు,మరెన్నో ప్రభుత్వ పథకాలు నేరుగా ప్రజలకు అందింది అది కేసిఆర్ ఘనత.ఇప్పటికైనా ఇందిరమ్మ కమిటీలకు అవకాశం ఉంది. అర్హులైన నిరుపేదలపైన కాంగ్రెస్ , బీఆర్ఎస్ , బిజెపి , సిపిఐ, పార్టీలకు చెందిన వారికి బేదాభిప్రాయాలు లేకుండా ఇందిరమ్మ ఇల్లు కేటాయించి మీ గౌరవాన్ని నిలుపుకోండి అని బీఆర్ఎస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కారింగుల కిష్టయ్య,కర్రె చంద్రశేఖర్, బీఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఒగ్గు మల్లేష్,సోషల్ మీడియా కన్వీనర్ ఇండ్ల ప్రసాద్,దుద్దురు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఆలేరు భువనగిరి ఎమ్మెల్యేలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి.ఆలేరు అభివృద్ధి కోసం గంధమల్ల ప్రాజెక్టు నిర్మాణం పనుల పురోగతి తెలుసుకోవడం జరిగింది.ఆలేరు అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు అన్ని విజయవంతం చేస్తున్న సందర్భంగా సీఎం ఎమ్మెల్యేని అభినందించారు.ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించడం జరిగింది.రాబోయే ఎన్నికల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టి విజయవంతం చేయగలరని కోరడం జరిగింది.పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు టికెట్ ఇచ్చి గెలిపించగలరని కోరడం జరిగింది.




# పెద్దవంగరలో చేపలు మృత్యువాత

- ఘటనపై పలు అనుమానాలు
- ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి





**పెద్దవంగర అక్టోబర్ 14 తొలి అక్షరం:** మండల కేంద్రంలో ఏడవెల్లి మధు,రమేష్, శ్రీను, కృష్ణ,బొత్తల తండాకు చెందిన సోమన్న, బాలాజీ, యాకన్న. రాజన్న. అనే రైతులు చిన్న చిన్న కుంటలు తీసి కొర్రమీను చేపలను పెంచుకుంటున్నారు అయితే సోమవారం ఉదయం మూడు గంటల సమయంలో వర్షం పడటంతో నీటి కుంటలో ఉన్నట్లుండి ఒక్కసారిగా చేపలన్నీ చనిపోయి నీటి పై తేలాడుతున్నాయి. మంగళవారం తెల్లవారే సరికి ప్రత్యక్షమైన ఈ సంఘటనను చూసిన తండా వాసులు విస్మయం వ్యక్తం చేశారు.వివరాల్లో కెళ్తే సోమవారం ఉదయం కురిసిన వర్షానికి కుంటలో చేపలన్నీ చచ్చి తేలాడుతున్నాయి. చేపల మృతికి కారణాలు తెలియడంలేదు. చెరువులో ఎవరైనా ఏదైనా విషమందు కలిపారా, చేపల మృతికి ఏదైనా చల్లారా అని తండా వాసులు అనుమానిస్తున్నారు. వర్షపు నీటి ద్వారా ఏదైనా జబ్బు వచ్చిందా అని కూడా అనుమానిస్తున్నారు. కుంటలో చేపలు చనిపోయిన విషయమై రైతులను ప్రశ్నించగా ఇందుకు కారణాలు స్పష్టంగా తెలియడం లేదన్నారు.చనిపోయిన చేపలను, కలుషితమైన నీటిని పరీక్షలకు పంపిస్తామని, వైద్యుల సూచనల మేరకు చెరువు పరిశుభ్ర చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రభుత్వమే ఆదుకోవాలని విజ్ఞప్తి. రైతు గుగులోత్ సోమన్న,తమ వ్యవసాయ భూమిలో 20 గుంటలలో చిన్న చిన్న కుంటలు తీసి రూ.50 లక్షల విలువైన 80 వేల చేపపిల్లను వదిలాం. ఇంకో వారంలో చేప పంట చేతికి వచ్చేది. వర్షం కారణంగా చేపలన్నీ ఒక్కసారిగా చనిపోవడంతో ఎం చేయాలో తెలియడం లేదు దీంతో కనీసం పెట్టుబడి సొమ్ము కూడా దక్కే పరిస్థితి లేదు. ప్రభుత్వంమే ఆదుకోవాలని కోరారు

## సీతారాంపురంలో 'గుడిలు కట్టిస్తామన్న' హామీ 694 రోజుల తరువాత కూడా మురళి నాయక్ మౌనమే!

**త్రిమూర్తి ఆలయాలపై ఎమ్మెల్యే పంతమా..?**

**గ్రామంలో ఎక్కడ కూర్చున్నా వినిపిస్తున్న చర్చ.. బ్రహ్మంగారి, ముత్యాలమ్మ, ఆంజనేయస్వామి గుడుల హామీలు?**

**యువత, గ్రామ నాయకులు, వృద్ధులు హామీల అమలుపై తీవ్ర ఆవేదనలో**

**స్థానిక ఎన్నికల ప్రభావం ఊరంతా చర్చార్హం**

**ఎమ్మెల్యే నిజంగా గుడుల పనులు ప్రారంభిస్తారా?**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 14:** నెల్లికుదురు మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామంలో ప్రతి వీధిలో, ప్రతి మూలలో వినిపిస్తున్న చర్చ 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో, ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రచార రథంపై నిలబడి, గ్రామస్తుల ముందేహామీ ఇచ్చారు:"మీ ఊరిలో చరిత్ర కలిగిన బ్రహ్మంగారి గుడి, నేను గెలిచిన వెంబటే కట్టిస్తా. మీ గ్రామ రక్షణగా ఉన్న ముత్యాలమ్మ గుడిని, నేను గెలిచిన వెంబటే అపురూపంగా కట్టిస్తా. అలాగే, ఆంజనేయస్వామి గుడికి ఎలాంటి నీడ లేదు, దాన్ని అద్భుతంగా కట్టిస్తా" అన్నారుఅయితే, 694 రోజులు గడిచినా ఒక్క పని ప్రారంభం కాలేదు. గ్రామంలోని ఎక్కడ కూర్చున్నా, ప్రజల మధ్య "గుడులు, గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఎప్పుడు స్పందిస్తారు?" అనే చర్చ వినిపిస్తోంది."ప్రచార సమయంలో ఇచ్చిన హామీలు ఇంకా అమలులో లేవు. మన ఊరు, మన గుడులు ఎందుకు మర్చిపోయారువారు ప్రశ్నిస్తున్నారు.యువత, గ్రామ నాయకులు, వృద్ధులు ఒక్కచోట కలసి హామీలు ఎందుకు ఇంకా పనిగా మారలేదో, గుడులు ఎప్పుడు పూర్తి అవుతాయో చర్చిస్తున్నారు. స్థానిక ఎన్నికల ముందు ఈ అంశం ప్రజల రాజకీయ ఆలోచనపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నదని వారు పేర్కొంటున్నారు."మాకు ఇచ్చిన హామీలు మాటల్లోనే కాకుండా పనిగా కూడా చూపించాలి. బ్రహ్మంగారి, ముత్యాలమ్మ, ఆంజనేయస్వామి గుడుల పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో 694 రోజుల తర్వాత ఎమ్మెల్యే నిజంగా చూపిస్తారా అన్నది ఇప్పుడు చూడాలి అంటున్న ప్రజలు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కారు జోరు

- బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్
- రహమత్ నగర్ డివిజన్ ఎన్నికల ప్రచార సన్నాక సమావేశంలో పాల్గొన్న రవీందర్ యాదవ్




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 14:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని టిఆర్ఎస్ సీనియర్ నేత వై.రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ భవన్ లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధిలోని రహమత్ నగర్ డివిజన్ ఎన్నికల ప్రచార సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాల లబ్ధిదారులే మరో మారు కారు గుర్తుకు ఓటు వేసి ఘనవిజయాన్ని అందిస్తారని చెప్పారు. దివంగత నేత మాగంటి గోపీనాథ్ తో ఈ ప్రాంత ప్రజలకు ప్రత్యేక అనుబంధం ఉందని, రహమత్ నగర్ అభివృద్ధిలో ఆయన పాత్ర వెలకట్టలేనిదని గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లతో పాటు నగర ప్రధాన నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు, మేధావులు ఇప్పటికే ఇంటింటి ప్రచారంలో భాగస్వాములు అయ్యారని, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఎత్తుగడలు వేసిన కారు గుర్తు విజయాన్ని ఎవరు ఆపలేరని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల గుండెల్లో బుల్డోజర్స్ పరిగెత్తున్నాయని, ఎప్పుడు ఏ ప్రమాదం వచ్చి పడుతుందో అనే భావనతో ఇక్కడి ప్రజలు ఉన్నారని చెప్పారు. వేలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ కారు గుర్తు గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమలో పార్టీ ప్రధాన నేతలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభిప్రాయం మేరకే అధ్యక్ష నియామకం

● అధిష్టాన నిర్ణయమే తుది నిర్ణయం





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 14:** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల కార్యకర్తల అభిప్రాయం మేరకే అధ్యక్ష ఎన్నిక ఉంటుందని ఏ ఐ సి సి అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టిపిసిసి అబ్సర్వర్ శాసనసభ్యులు శంకర్, ఎండి అవేజ్, ఇందిరా రావులు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా, సంఘటన్ సృజన్ అభియాన్ – తెలంగాణ కార్యక్రమం థీమ్ టీపీసీసీ ఆదేశాల మేరకు మహబూబాబాద్ శాసనసభ్యులు వైద్యులు భూక్యా మురళీ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడం. కాంగ్రెస్ పార్టీ ఆత్మలోని ఈ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టే ప్రయత్నంగా ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోంది అని తెలిపారు. ప్రజలలోనుండి ప్రజానాయకులను ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం. ప్రతి జిల్లాలో స్థానిక నాయకులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను సేకరిస్తున్నాం. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గల ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి నాయకుడితో వ్యక్తిగతంగా చర్చించి, వారి అభిప్రాయాలను టీపీసీసీ మరియు ఏఐసీసీకి పంపుతాం. ఈ విధానంతో పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది అని తెలిపారు. శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల మనసులో ఉన్న నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రతీక. నాయకత్వం ప్రజల అభిప్రాయాలతో, ప్రజల అంగీకారంతో ఎంపిక అవుతుందంటే అదే నిజమైన ప్రజాస్వామ్యం. ఈ 'సంఘటన్ సృజన్ అభియాన్' కార్యక్రమం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనం ముందుకు వెళ్తున్నాం, అని అన్నారు.అనంతరం వారి సమక్షంలో దరఖాస్తు ఫారమ్ను విడుదల చేసి, ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లకు అందజేశారు. అనంతరం జిల్లా స్థాయి నాయకులతో వ్యక్తిగతంగా (సీక్రెట్గా) అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. సేకరించిన అభిప్రాయాలను టీపీసీసీకి నివేదికలను పంపుతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, యూత్ అధ్యక్షులు సురేష్, జిల్లా నాయకులు మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు నరసింహ చారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర నాయకులు విశ్వనాథం గౌడ్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** టి ఆర్ 9 విలేఖరి నరసింహ చారి బావ అయిన రాళ్ల బండి నరసింహాచారి ఇటీవల మృతి చెందడంతో సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీనియర్ జర్నలిస్ట్ బైరి విశ్వనాథం గౌడ్ మంగళవారం యాదగిరిగుట్టలోని వారి నివాస గృహానికి చేరుకొని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా నరసింహ చారి కుటుంబాన్ని ఆయన బావ కుటుంబాన్ని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇటువంటి ఆపత్కాలంలోనే ధైర్యంగా ఉండాలని అన్నారు.వారి కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు.కాగా మృతుడు రాళ్ల బండి నరసింహాచారి కుటుంబం పేదరికంలో ఉన్నందున వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రాష్ట్ర నాయకులు బైరి విశ్వనాథం గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.వారికి ప్రభుత్వం అండగా నిలవాలని ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తగిన విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నర్సింహ చారి కుటుంబానికి తగిన విధంగా సహాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మృతుడు రాళ్లబండి నరసింహాచారి భార్య కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.వారికి ఎప్పుడూ ఎటువంటి సమస్య వచ్చినా తాము అండగా ఉంటామని ధైర్యం పలికారు.అదే విధంగా టి ఆర్ నైన్ యాదగిరిగుట్ట రిపోర్టర్ కే నరసింహ చారిని అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఆ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పలువురు జర్నలిస్టులు,స్థానిక నాయకులు ఉన్నారు.

# మనసున్న మహారాజు మా మంకాల శ్రీశైలం

**తొలి అక్షరం/కొత్తూరు, అక్టోబర్ 14:** షాద్ నగర్ ఠాగూర్ స్కూల్ గ్రౌండ్ లో రాష్ట్రస్థాయి కరాటే కుంపు పోటీలు బాలకృష్ణ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించినారు.ఇందులో కొత్తూరు మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కట విభాగంలో గీతేశ్వర్. వాసుదేవ్ సంజయ్ గోల్డ్ మెడల్స్ సాదించినారు.మరియు హర్ష. అవినాష్ బ్రోన్జ్ మెడల్ సాధించినారు. స్పైరింగ్ విభాగంలో కొండారెడ్డి శివ బ్రోన్జ్ మెడల్ సాధించినాడు.గెలిచిన విద్యార్థులను చేగురు గ్రామానికి చెందిన మంకాల శ్రీశైలం అభినందిస్తూ సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. చదువుతోపాటు కరాటే సెల్ఫ్ డిఫెన్స్ జిమ్నాస్టిక్ నేర్చుకోవడం ద్వారా మానసికంగా శారీరకంగా మన శరీరము ఎంతో ఫిట్టుగా ఆరోగ్యంగా ఉండడానికి ఉపయోగపడుతుంది అని అన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ మీరు ఇంకా అవుట్ ఆఫ్ కంట్రీలల్లో కూడా పాల్గొని విజయాలు సాధిస్తారని మీ తల్లిదండ్రులకు మరియు మీ కోచ్ కరాటే మాస్టర్ శివక్రిష్ణ గౌడ్ కి మంచి పేరు తేవాలని చెబుతూ 10,000 ఆర్థిక సహాయం చేశారు.





## ఆలేరు మండల కుమ్మరి సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గంగదారి సుధీర్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలో కుమ్మర సంఘం మండల కమిటీ ఎన్నికలు ఘనంగా జరిగాయి.రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం,జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆలేరు మండల కుమ్మరి సంఘం కమిటీ ఎన్నికలు మండల కేంద్రంలో అత్యంత ఉత్సాహంగా,ఘనంగా నిర్వహించబడ్డాయి. మండలంలోని అన్ని గ్రామాల కుమ్మరి కులస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్నికల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, వృత్తిదారుల సమస్యల పరిష్కారం,యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి.అనంతరం సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో కొత్త కమిటీని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గంగదారి సుధీర్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా జివిలికపల్లి సత్యనారాయణ,కోశాధికారిగా కోరుటూరి బిక్షపతి, ఉపాధ్యక్షుడిగా శనిగరం హరీష్, గౌరవ అధ్యక్షుడిగా గంగదారి ఇస్తారి,సలహాదారులుగా కోరుటూరి నరసింహులు, గంగదారి సత్తయ్య,కట్కూరి రామకృష్ణ,కార్యదర్శిగా తేరాల నరసింహ,అసోసియేట్ అధ్యక్షుడిగా కోరుటూరి బాలురాజు,సహాయ కార్యదర్శులుగా గంగదారి రాజు, కట్కూరి సిద్ధులు,రాజకీయ విభాగంలో కోరుటూరి సతీష్, ఉద్యోగ విభాగంలో కందికొండ సాగర్,యువత విభాగంలో తాడూరి భాస్కర్,మీడియా విభాగంలో కోరుటూరి ఉపేందర్ లు ఎన్నుకోబడ్డారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ,సంఘ అభివృద్ధి,వృత్తిదారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడం,మరియు యువతకు కొత్త అవకాశాలు కల్పించడంలో నిరంతర కృషి చేస్తామని తెలిపారు.ఎన్నికల్లో పాల్గొన్న సభ్యులు కొత్త కమిటీకి హృదయపూర్వక అభినందనలు తెలియజేసి,సంఘ అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు,గ్రామ నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి ప్రభుత్వం అయితే ప్రతి గ్రామంలో ప్రభుత్వ భూమిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి: జిల్లా రైతు సంఘాల నేతలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి. సోమవారం తెల్లవారుజామున కురిసిన అకాల వర్షానికి యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు మండలాల పరిధిలోని వివిధ గ్రామాలలో అనేకమంది రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ఆకాల వర్షానికి నేల పాలవడంతో తీవ్రంగా నష్టపోయారని వారిని ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని కోరారు.ప్రైవేటు స్థలాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తున్నారు. ప్రైవేటు స్థలాలు ధాన్యం నిలువ పోసి అమ్మేందుకు అనువుగా ఉండటంలేదు. కావున ప్రభుత్వం ఆధికారులు గ్రామాల్లోని ప్రభుత్వ స్థలాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అయితే ఆ స్థలాలను కొనుగోలు కేంద్రాలకు అనుకులంగా మార్కెటింగ్ శాఖ అభివృద్ధి పర్చినట్లైతే పరిమినేంటుగా ఉంటుంది. వర్షాలకు నీరు నిలవకుండా ప్రభుత్వం చేయడం వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా ఉంటుంది. తక్షణమే ప్రభుత్వం ఆధికారులు స్పందించి ప్రతి గ్రామంలో పరిమినేంటుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రం స్థలం ఉండటంతో ఎవరి అభ్యంతరాలు ఉండవు. రైతులకు దన్నుగా ఉంటుంది. ప్రభుత్వం రైతు పక్షపాతి అయితే వెంటనే యాసంగి పంటవరకు ప్రతి గ్రామంలో ప్రభుత్వ భూములను గురించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతున్న యాదాద్రి భువనగిరి జిల్లాలోని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# బాలికలు అన్ని రంగాలలో ముందుండాలి

● బాలికల సంరక్షణ ఎంతో అవసరం ● జనంపల్లి గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు ● హాజరైన ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామం మంగళవారం రోజున బాలికలు అన్ని రంగాలలో ముందుండాలని,సంరక్షణ ఎంతో అవసరమని మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మండల పరిధిలోని తెలంగాణ గురుకుల పాఠశాల %a% కళాశాల నందు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి అదేశాలనుసారం,మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగమణి సమక్షంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించి, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డ, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి అంతర్జాతీయ బాలికల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ అవగాహన సదస్సుకి మొత్తం 460 విద్యార్థులు హాజరైనారు.హాజరైన విద్యార్థులకి బాలికల చట్టాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టం, మహిళల రక్షణ, సంరక్షణ, విద్య, వైద్యం, సమాన హక్కులు, లింగ వివక్ష, తదితర అంశాలపై అవగాహన కల్పించడం కల్పించారు.అనంతరం విద్యార్థులకి కల్పిస్తున్న వసతులు,సౌకర్యాలు,భోజన సదుపాయం పరిశీలించి, చదువుతో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి రాఘవేందర్,వెంకట్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రోళ్ల విజ్జయ్య చిత్ర పటానికి శ్రద్ధాంజలి

- ఘటించిన మాజీమంత్రి, మాజీ ఎమ్మెల్యేలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** సిద్దిపేట్ జిల్లా గంగాపూర్ గ్రామంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తండ్రి విజ్జయ్య ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్,గ్యాదర్ కిషోర్ కుమార్,పైళ్ల శేఖర్ రెడ్డి,రవీందర్ కుమార్, రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.


## జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డితో భేటీ

- భేటీలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- ఎన్నికల ప్రచార అంశాల మీద చర్చించిన నేతలు



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 14:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అవలంభించాల్సిన అంశాలపై జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే దివంగత పి జనార్దన్ రెడ్డి తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి గారిని బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు వారి నివాసంలో బేటీ అయ్యారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ భేటీలో పలు అంశాలపై చర్చించిన నేతలు

## ములుగు తాత్కాలిక బస్టాండ్ బురదమయం




**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 14 :** ములుగులోని లక్ష్మీనగర్ వద్ద ఉన్న ములుగు జిల్లా కేంద్రంలోని తాత్కాలిక బస్టాండ్ వర్షపు నీరు, బురదతో అధ్వానంగా తయారైంది. బస్సులు బురదలో దిగబడటం వల్ల డ్రైవర్లు ప్రాంగణంలోకి రావడం మానేశారు. దీంతో ప్రయాణికులను రోడ్డుపైనే ఎక్కించుకోవడం, దించుకోవడం చేస్తున్నారు. వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కారానికి అధికారులు స్పందించి, తగిన ఏర్పాట్లు చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఉచిత సైనిక శిక్షణకు సువర్ణావకాశం!

**తొలి అక్షరం/వలిగొండ, అక్టోబర్, 14:** మన గ్రామ యువత కోసం ఒక గొప్ప అవకాశం! డిఫెన్స్ ఉద్యోగాలకు (సైనిక/రక్షణ రంగం) వెళ్లాలనుకునే యువతీయువకులకు మా సైనిక గ్రూప్ / సైనిక యువత మోటివేషనల్ సొసైటీ తరపున ఉచిత శిక్షణ అందిస్తున్నాం.శిక్షణా వివరాలు:శిక్షణ: మాజీ సైనికులచే రెండు నెలల ఉచిత శిక్షణ.వసతి: భోజన సౌకర్యం మరియు వసతి గది (రూము) పూర్తిగా ఉచితం.ఇతర సౌకర్యాలు: చదువుకోవడానికి అవసరమైన బుక్స్, రెండు జతల యూనిఫాం మరియు షూస్ ఉచితంగా ఇస్తాము.ఎవరి కోసం: డిఫెన్స్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఉన్న మన గ్రామంలోని యువత కోసం.సంప్రదించవలసిన వారు:పి. రామకృష్ణ ముదిరాజ్. హెడ్ కానిస్టేబుల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీ మేడ్చల్/అంబర్పేట్పదవి: మేడ్చెల్ మాల్కాజ్గిరి జిల్లా ఇన్‌ఛార్జ్ సంప్రదించవలసిన నంబర్: 8712594853ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి! జై హింద్!.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- తల్లిదండ్రులు అవగాహన కల్పించాలి:**

**పట్టణ ఎస్హెచ్ఓ గట్ల మహేందర్ రెడ్డి**




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 14:** సైబర్ నేరల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్హెచ్ఓ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన కార్యక్రమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో విద్యార్థులు ఎక్కువగా ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇతర ఆన్లైన్ గేమ్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఆన్లైన్ అరెస్ట్ లు, OTPలు మెదలగు ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని, అట్టి మోసాల పట్ల, అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని, విద్యార్థులను ఉద్దేశించి ఇంట్లో తల్లి తండ్రులకు, పెద్దలకు కూడా ఇట్టి నేరాల పట్ల అవగాహన కల్పించాలని చెప్పారు, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి, స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు టౌన్ . శివ, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## విట్యాల గ్రామం అంగన్వావాడీ కేంద్రములో పోషణ అభియాన్ కార్యక్రమం





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 14:** షాద్ నగర్ నియోజవర్గంలోని ఫరక్ నగర్ మండలంలోని విట్యాల గ్రామంలోని అంగన్వావాడీ కేద్రములో పోషణ మాసం నిర్వహణ తల్లిపాల ప్రాముఖ్యత పోషకాహారము మానవ శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుందని, ఇది మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తుందని, ఇది శక్తి స్థాయిలను పెంచుతుందని పోషణ గురించి వివరించిన ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి, హెల్త్ డిపార్ట్మెంట్ వారు తెపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు సుమలత, శంకరమ్మ, ఆశ వర్కర్ సరిత, పద్మ మరియు రవి, డా. యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

**- ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి**

**- అమ్మ దేవి అనాధ ఆశ్రమం**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామ వాస్తవ్యులు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం రోజు దిల్సుక్ నగర్లో గల అమ్మ దేవి అనాధ ఆశ్రమంలో 50 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా ఫౌండేషన్ సేవలు అనాధ ఆశ్రమాలకు ప్రాముఖ్యత ఇవ్వడం జరిగిందని మా ఇంట్లో జరిగే ప్రతి వేడుకను మేము ఆశ్రమాలతో వాళ్ల మధ్యల జరుపుకోవడం మాకు సంతృప్తిగా ఉంటుందని అన్నారు. మా ఫౌండేషన్ సేవలు ఇలాంటి ఆశ్రమాలకు ఎప్పుడు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పచ్చిమట్ల శివ హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాత్సల్యలో ముగిసిన ప్రాంగణ నియామకాలు

**● వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, భువనగిరి ప్రాంగణంలో మెగా జాబ్ మేళా**

**● 54 మంది విద్యార్థుల ఎంపిక**






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ అనంతారం భువనగిరి నందు మెగా జాబ్ ఫెయిర్ తేదీ 13-10-2025 , 14-10-2025 రోజున చాలా అట్టాహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళాను ఘనంగా ప్రారంభించారు. ఈ మెగా జాబ్ ఫెయిర్ నిర్మాణ ఆర్గనైజేషన్ మరియు వాత్సల్య విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహించారు. ఉదయం నుండి చాలా సందడిగా ప్రారంభమైన ఈ జాబ్ ఫెయిర్లో విద్యార్థునీ విద్యార్థులు చాలా ఉత్సాహంగా వివిధ కంపెనీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఈ జాబ్ మేళా నందు వివిధ ప్రముఖ 9 కంపెనీలు పాల్గొన్నాయి. ప్రీమియర్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుండి హెచ్ఆర్ ప్రతినిధిగా వేణు, హెచ్ ఎస్ ఎన్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుండి హెచ్ఆర్ ప్రతినిధిగా శ్రీహల్య,క్వెస్ కార్ప్ కంపెనీ హెచ్ఆర్ ప్రతి నిధులు లోకేష్ మరియు అఖిల,అపోలో ఫార్మసీ కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధి రఘుపతి,మెడ్ ప్లస్ ఫార్మసీ కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధి జగన్, బెల్ స్పర్ మైక్రో ఫైనాన్స్ కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధి మోహన్, పేటీఎం కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధి నాగరాజు,రేడియంట్ అప్లికేషన్స్ హెచ్ఆర్ ప్రతినిధి సిద్దు మరియు నిర్మాణ్ ఆర్గనైజేషన్ సంస్థ ప్రతినిధులు మోహన్,నాగరాజు సంపత్ ఈ జాబ్ మేళాలో కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులుగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 200 మంది ఔత్సాహికులు ఈ ఉద్యోగాల కొరకు జాబ్ మేళాలో పోటీపడ్డారు. మొత్తం నాలుగు రౌండ్లుగా జరిపిన ఇంటర్వ్యూలలో 54 మందిని ఎంపిక చేసి కంపెనీ ప్రతినిధులు ఆఫర్ లెటర్లు అందజేశారు. ఎంపికైన క్యాండిడేట్లు పది రోజులలో కంపెనీ హెడ్ ఆఫీస్ నందు జాయినింగ్ రిపోర్ట్ అందజేయాలని నిర్మాణ ఆర్గనైజేషన్ ప్రతినిధి సంపత్ అన్నారు. మరియు వాత్సల్య విద్యాసంస్థల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థులలో ఎక్కువగా తమ కళాశాల విద్యార్థులు ఉండడం హర్షనీయమని అన్నారు. వాత్సల్య విద్యాసంస్థలలో తాము సాంకేతిక విద్యతోపాటు విద్యార్థులకు కావలసిన శిక్షణ మరియు నైపుణ్యాన్ని అందజేస్తున్నామని, అందుకు అనుగుణంగా తమ కళాశాల ప్రొఫెసర్లు మరియు ఫ్యాకల్టీ విద్యార్థులకు వాటి యందు పట్టు సాధించటానికి మెలకువలు నేర్పిస్తూ వారి నైపుణ్యాన్ని పెంపొందిస్తానికి కృషి చేస్తున్నారని వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ అన్నారు. అలాగే, మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా నినాదంతో తమ కళాశాల యందు స్టార్ట్ అప్ సెంటర్లు మరియు ఇంక్యుబ్యూటర్లను విద్యార్థుల ద్వారా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల చేత సెమినార్లు నిర్వహించి మరియు వివిధ కంపెనీల సహకారంతో లైవ్ ప్రాజెక్ట్స్,లైవ్ ఇంటర్నషిప్ల విద్యార్థులకు అందిస్తున్నామని అన్నారు. తద్వారా వారికి రియల్ లైవ్ ప్రాజెక్ట్స్ ద్వారా మరింత విజ్ఞానం వస్తుందని వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ అన్నారు. వాత్సల్య విద్యాసంస్థల ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థులు దేశ విదేశాలలో మంచి ఉద్యోగాలు సంపాదించి స్థిరపడ్డారని అన్నారు. కొంతమంది విద్యార్థులు ఎంటర్ప్రెనేర్ లుగా రాణిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఈ జాబ్ మేళాలో పాల్గొన్న అన్ని కంపెనీలకు మరియు హెచ్ఆర్ ప్రతి నిధులకు, అలాగే నిర్మాన్ ఆర్గనైజషన్ ప్రతి నిధులకు ధన్యవాదములు తెలియజేశారు. వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళా, ప్రతిభావంతులైన విద్యార్థులను మరియు గౌరవనీయమైన కంపెనీలను ఒకే వేదిక మీదకి తీసుకొస్తుంది. నైపుణ్యం,ఆశయం మరియు విజయానికి సరియైన వేదికను సృష్టిస్తుంది. మీరు నమ్మకంగా ఉండండి మరియు మీ కోసం వేచి ఉన్న అవకాశాలను పొందండి అని అన్నారు. మా వాత్సల్య కాలేజీ విద్యార్థులు ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయినందుకు నాకు ఎంతో గర్వంగా ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఎస్ నరేందర్ రెడ్డి,వై రామాంజనేయులు, పరమేశ్వరి,శృతి, నర్మదా,అనూష, కరుణాకర్,అకాడమీక్స్ ఇంచార్జ్ సురేష్ ,రేఖా,జి వెంకటేశ్వర్లు, వాత్సల్య ఫార్మసీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు భవాని, సునీల్ మరియు మనీషా,నాన్ టీచింగ్ స్టాఫ్ గోపాలకృష్ణ,స్వాపిక, కల్పన,కావ్య మరియు శంకర్ పాల్గొన్నారు.

# వివిధ రకాల నేరాలకు సంబంధించి జిపఉపా ఆలేరు అవగాహన కలిపించిన పోలీసులు






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంగళవారం రోజున రాచకొండ పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం,రాచకొండ యస్.ఓ.టి. ఎల్.బి.నగర్ ఇంచార్జ్ అడిషనల్ డి.సి.పి.ఎండీ షాకీర్ హుసేన్ సూచనల మేరకు రాచకొండ ఏ.హెచ్.టి.యు. వారి ఆధ్వర్యంలో యాదాద్రి భోనగిరి జిల్లాలోని ఆలేరు పోలీసు స్టేషన్ పరిధిలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ లో అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాచకొండ ఏ.హెచ్.టి.యు.ఎస్సై ఎండీ.ఖలీల్ అహ్మద్,మహిళా ఏఎస్సై మీనా కుమారి, పోలీసు కానిస్టేబుల్ భాను ప్రసాద్ ,ఎస్పీఓ అరుణ,మరియు ఆలేరు ఎస్సై వినయ్ మరియు ఆలేరు పోలీసు స్టేషన్ స్టాఫ్ వారి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సులో ఎస్సై ఎండీ. ఖలీల్ అహ్మద్,విద్యార్థిని,విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాల కార్మికులు,నిర్భంధ కార్మికులు గురుంచి,బాల బాలికలపై లైంగిక వేధింపులు,బాల్య వివాహాలు, బాలికలను,మహిళలను మోసపూరితంగా లేదా బలవంతంగా అపహరించి బలవంతపు వ్యభిచారం చేయించడం,బాలలను అమ్మడం అమ్మి వారితో బిక్షాటన చేయించడం,బాలికలను వేధించడం,సైబర్ క్రైమ్స్ చేయించడం,అవయవాల మార్పిడికి వీళ్ళను ఉపయోగించడం మరియు మహిళలకు ప్రయాణంలో టి.సేఫ్ అప్లికేషన్ ఉపయోగించడం,రోడ్డు భద్రత,మత్తు పదార్థాల వాడకం, కొత్త చట్టాలు అయిన భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష,భారతీయ సాక్ష్యా అధినియమ్ లపైన అవగాహన కల్పించారు. సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలకు గురి అయితే డయల్-1930,ఉమెన్ హెల్ప్ లైన్-1091, 181, చైల్డ్ హెల్ప్ లైన్-1098/112, డయల్-100 వంటి విభిన్న సేవల కోసం వేర్వేరు నంబర్లను ప్రజలు ఉపయోగించేవారు. అయితే ఇప్పుడు వీటి స్థానంలో ఒక్కటే నంబర్ - 112 కొనసాగనుంది. ఈ మార్పుతో అన్ని అత్యవసర సేవలకు వేగంగా,సమర్థవంతంగా స్పందించడం జరుగుతుంది. ఈ సదస్సులో పోలీసుశాఖతో పాటు స్కూల్ ప్రిన్సిపల్ మంజుల , మరియు టీచర్లు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షుడి ఎంపికలో కార్యకర్తల అభిప్రాయానికే పెద్దపీట...

**డోర్నకల్ నియోజకవర్గంలో నిర్వహించిన కార్యకర్తల అభిప్రాయ సేకరన**

**కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**సమావేశంలో పాల్గొన్న డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డా.రామచంద్రు నాయక్ , డీసీసీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి, అబ్జర్వర్లు**





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 14:** డిసిసి అధ్యక్షుడి ఎన్నిక కోసం అధిష్టానం చేపట్టిన సంఘటన్ సృజన్ అభియాన్... తెలంగాణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం డోర్నకల్ నియోజకవర్గంలో మరిపెడ పట్టణంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్ లో డోర్నకల్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుడి ఎంపికలో ప్రతి కార్యకర్త యొక్క అభిప్రాయానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయగల సామర్థ్యం ,జిల్లాలో ఉన్న ఎమ్మెల్యే లను సమన్వయం చేసే వ్యక్తిని ప్రతిపాదించాలని కోరారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో గత 10 సంవత్సరాలుగా పార్టీకి కష్టపడి పని చేసిన కార్యకర్తలకు అవకాశం దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా అబ్జర్వర్లు మీడియా సమక్షంలో డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు ఫారమ్ను విడుదల చేశారు. ఆతర్వాత డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో ముఖాముఖి నిర్వహించారు. జిల్లా, తాలూకా, మండల స్థాయి నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ ప్రధాన అబ్జర్వర్ మరియు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డా.రామచంద్రు నాయక్, డీసీసీ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి గా, టీపీసీసీ ప్రతినిధులు ఎం.డి. అవేజ్, ఇందిరా రావు,అరుణ్ కుమార్ గౌడ్, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు,షాద్ నగర్ నియోజక వర్గానికి చెందిన నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ కృష్ణా , సీతారాం, శివ (చేగూర్ ) పాల్గొన్నారు.

# ఆ గ్రామాలకు పడవ ప్రయాణమే దిక్కు!

**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 14:** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయిలో 2023లో వచ్చిన వరదల్లో 8 మంది మృతి చెందిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అదే సమయంలో దొడ్ల వద్ద జంపన్నవాగుపై నిర్మించిన బ్రిడ్జి సైతం కూలిపోయింది. ఈ బ్రిడ్జి నిర్మాణం 2015లో అప్పటి మంత్రి చందూలాల్ ప్రారంభించి, 2018లో పూర్తి చేశారు. 2022 వానాకాలంలో స్వల్పంగా కుంగి 2023లో పూర్తిగా కూలిపోయింది. అప్పటినుంచి 3 గ్రామాల ప్రజలకు పడవ ప్రయాణమే దిక్కయింది.



# కోట్లు వెచ్చించిన అస్తవ్యస్తంగా ఆర్యుబీ -సమన్వయ లోపమే దుస్థితి




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 14:** కోట్లు వెచ్చించిన ఆర్ యు బి పనులు అస్తవ్యస్తంగానే ఉండడంతో ప్రజలు అష్ట కష్టాలు పడవలసిన దుస్థితి నెలకొందని భారత కమ్యూనిస్టు పార్టీ పురపాలక సంఘ మాజీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి అన్నారు. మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రతినిధి బృందం సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ యు బి ని సందర్శించి సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ 2011 సంవత్సరంలో రూ.. 18 కోట్లతో నిర్మాణం చేపట్టి తిరిగి మరొకసారి అదే సంవత్సరంలోనే రెండు కోట్ల 50 లక్షలు పనులు గత బిఆర్ఎస్ హయాంలో చేసిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదన్నారు. ముఖ్యంగా ఆర్యుబి వద్ద పగిలిన డ్రైనేజీ పైప్లైన్లు బురదమయంగా మారి వాహనాదారులకు పాదాచారులకు ఇబ్బందిగా మారిందన్నారు. ముఖ్యంగా వరద నీరు బురద నీరు నిలిచి పగిలిన పైపుల ద్వారా వచ్చే లీకేజీల నీరు మొత్తం మిండనం వలన కొత్త బజార్ నుంచి పాత బజార్ పాత బజార్ నుంచి కొత్త బజార్ కు రావాలన్నా పోవాలన్నా నరక కోపంగా ఆర్యుడి ఉందన్నారు. ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరిగినా అధికారులు పట్టించుకోవడం లేదు ముఖ్యంగా ఆర్యుబి నిర్వహణ ఎవరిది అని డిమాండ్ చేశారు ఆర్ ఎం బీ ద రైల్వేదా మున్సిపాలిటీ దా ఎవరిదో తేల్చి వెంటనే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో రావాలంటే వాహనాదారులు పాదాచార్యులు భయపడుతున్నారని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని గతంలో ప్రమాదాల జరిగి మరణించిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు కోట్లు వెంచించినాడు టిఆర్ఎస్ అధికార పార్టీ వారు దండుకోవడమే తప్పే సరైన పద్ధతిలో ఆర్యూబిని నిర్మించలేదన్నారు. ఇప్పటికైనా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మరి ఇక్కడున్న అధికారులతో చర్చించి ఆర్ఎన్బీ, రైల్వే మున్సిపాలిటీ దా మాట్లాడి దీనికి నిధులు వెచ్చించి తగిన మరమ్మత్తులు చేసి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున నిరసన ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పెరుగు కుమార్ దేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న వీరవెల్లి రవి జలగం ప్రవీణ్ నక్క నాగార్జున గాదం శ్యాం ప్రసాద్ యాదవ్ రాగం మల్లయ్య వెంకన్న పాల్గొన్నారు.

# ఇనుగుర్తి మండలం వచ్చి 1095 రోజులు అయినా పాత మండలం బోర్డుల దర్శనమిస్తున్నాయి

**ఎంపీడీవో కార్యాలయం ఉన్న బాలుర వసతి గృహం వద్ద కూడా బోర్డు యథాతథం**

**ఎంఈఓ ఆఫీస్‌కు కనుచూపుమేరలోని పాఠశాల బోర్డుపైనా పాత పేరే**

**కోమటిపల్లి పాఠశాల, గ్రామపంచాయతీ భవనాలపై కూడా కొత్త పేరు లేదన్న విమర్శలు**



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 14:** మహబూబాబాద్ జిల్లాలో ఇనుగుర్తి మండలం ఏర్పాటు చేసి కచ్చితంగా 1095 రోజులు దాటినా, ఇంకా క్షేత్రస్థాయిలో గుర్తింపు అందకపోవడం స్థానికుల్లో అసంతృప్తికి దారితీస్తోంది. ముఖ్యంగా ప్రభుత్వ కీలక కార్యాలయాలు, విద్యాసంస్థలు, పంచాయతీ భవనాలపై ఇప్పటికీ పాత మండలాల పేర్లే కొనసాగుతున్నాయి.మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం పీ డీ వో) కార్యాలయం నడుస్తున్న బాలుర వసతి గృహం వద్ద బోర్డు ఇప్పటికీ మార్పు చెందలేదు. ఇదే సమయంలో మండల విద్యాధికారి (ఎం ఈ ఓ) కార్యాలయానికి కేవలం కనుచూపుమేర దూరంలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాల బోర్డుపైనా కొత్త మండల పేరు ఏర్పాటుచేయకపోవడం అధికారుల నిర్లక్ష్యం ఇక కోమటిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల బోర్డుపైన పాత పేరు కొనసాగుతుండటం, అదే గ్రామంలోని గ్రామపంచాయతీ భవనంపైనా ఇప్పటికీ మార్పు జరగకపోవడం ప్రజల్లో ఆశ్చర్యాన్నీ, ఆవేదననీ కలిగిస్తోంది."ఇది మరచిపోయిన విషయం కాదు, పట్టించుకోని విషయం" అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. "కొత్త మండలంగా ప్రకటించి మూడు ఏళ్లు అయినా కనుచూపుమేరలో ఉన్న బోర్డులనే మార్చలేకపోవడం పరిపాలన సామర్థ్యానికి నిదర్శనం" సంబంధిత అధికార శాఖలు వెంటనే స్పందించి బోర్డుల మార్పు జరిపించాలని, ఇనుగుర్తి మండలానికి సరైన గుర్తింపు రావాలని కోరుతున్నారు.

# చేనేత జాతి చైతన్యం కోసం సమాయత్తం

- సంక్రాంతికి తెలంగాణ చేనేత కళాకారుల మేళా
- రాష్ట్ర చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్




**తొలి అక్షరం/రామన్నపేట,అక్టోబర్ 14:** చేనేత జాతి చైతన్యం కోసం సమాయత్తం అవ్వాలని దాని కోసం అన్ని జిల్లాలు పర్యటించి అందరిని ఆహ్వానించే ప్రయత్నం చేస్తానని తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం నాడు స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సంక్రాంతి తర్వాత తెలంగాణ చేనేత కళాకారుల మేళా నిర్వహిస్తామని ప్రాచీన కళ చేనేత పరిశ్రమ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రం లో ఉన్న చేనేత కళాకారులను, పద్మశాలి నాయకు లు, కవులు, కళాకారులు, రాజకీ య నాయకులు వివిధ హోదాల లో ప్రభుత్వం లో ఉన్న అధికారు లను ఒకే వేదిక మీద తెచ్చి చేనేత భవిష్యత్తు గూర్చి పెద్దఎత్తున మేళా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. చేనేతకు హితోదిక సహాయ సహకారాలు అందించే వివిధ సామాజిక స్పృహ ఉన్న నేతలన కూడా ఆహ్వానిస్తామని తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల చేనేత విభాగాల పెద్దలు చేనేత కార్మిక సంఘాలు అందరిని కలుపుకుని పెద్ద ఎత్తున సభ నిర్వహణ జరుగుతుందని ఆయన వెల్లడించారు.

# బాల్యవివాహాలు వద్దు.. చక్కని చదువులు ముద్దు..

- చించోడులో పాఠశాలలో పోషణ మాసం కార్యక్రమం
- ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఉదయ హాజరు
- బాల బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 14:** చిన్నతనంలోనే అమ్మాయిలకు వివాహాలు చేసి వారి జీవితాలను నాశనం చేయకుండా, చక్కని చదువులతో వారిని ముందుకు నడిపించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపి ఉదయ సూచించారు. ఫరూక్ నగర్ మండలం చించోడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూపర్ వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో బాలబాలికలకు పౌషికాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ అంగన్వాడీ ఆహ్వాన కార్యక్రమం, అన్నప్రాసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్థానికంగా దొరికే వస్తువులతో వివిధ పోషకాహార పదార్థాలను తయారు చేసి ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, బాలికలు, చిన్నారులు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. గర్భిణీలకు ఆహార పదార్థాల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్. విజయలక్ష్మి సంపూర్ణ ఆరోగ్యం గురించి చేపట్టవలసిన జాగ్రత్తలు వివరించారు. ఎంఈఓ మనోహర్ ,చించోడు పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ స్రవంతి,హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం రామచందర్, ప్రగతి ఎన్జీవో టీంకు చెందిన నవ్య, తులసి ,శ్రీకాంత్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మత్తులు చేయించాలి




**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 14:** రామన్నపేట మండల కేంద్రంలోని గ్రామలైన జనంపల్లి,ఇస్కిల,కక్కిరేణిల వరకు 13 కీలో మిటర్ల రోడ్డు మార్గం గోరమైన గుంతలు.పూర్తిగా పాడైపోయింది మనుషులు కూడా నడవలేని పరిస్థితి ఈ మూడు గ్రామల ప్రజలు మండల కేంద్రానికి వారి అవసరాల నిమిత్తం ఎమర్జెన్సీ సమయంలో కూడా ఈ రోడ్డు మార్గాన పోలోని పరిస్థితి, రామన్నపేట మండల కేంద్రం నుండి రాత్రి వేళ గ్రామాలకు పోవాలి అంటే తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని రోడ్డు మార్గం గుండా ప్రయాణం చేసే పరిస్థితి, ప్రస్తుతం ఉన్న రోడ్డు వేసి 20సంవత్సరాల అవుతుంది.గత ప్రభుత్వం బిఆర్ఎస్ 10 ఏళ్లు అదికారంలో ఉండి ఏరోజు పట్టించుకోని పరిస్థితి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడ రామన్నపేట నుండి కక్కిరేణి వరకు రోడ్డు గురించి పట్టించుకోని పరిస్థితి, ఈ రేవంత రెడ్డి హమిలు ఇచ్చి అధికారంలోకి రావడం తప్ప, రాకపోకల మార్గల గురించి ఆలోచన చేయాలనే పరిస్థితి ఈ పాలకులకు అదికారం కావలి తప్ప ప్రజల ప్రాణాల గురించి వారికి అవసరం లేదు. ముఖ్యంగా నల్లగోండ జిల్లాకు చెందిన మంత్రులు పేరు కే ఊన్నరు తప్ప ఏరోజు ఈ రోడ్డు మార్గం గురించి పట్టించుకునే పరిస్థితి లేదు.ఎన్నికల సమయంలో మంచి మయమాటలు చెప్పి ఓట్లు అడగడం తప్ప.ఈ నాయకులకు ప్రజల ఓట్లు కావాలి తప్ప ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఈ ప్రభుత్వానికి ఈ నాయకులకు అవసరం లేదు.తక్షణమో రామన్నపేట నుండి కక్కిరేణి గ్రామం వరకు బిట్ రోడ్డు నిర్మాణం చెప్పటాలి అని లేని ఏడలా గ్రామ ప్రజలచే పెద్ద ఎత్తున ధర్నాలు. చేస్తామని భారతీయ జనతా యువ మొర్చ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున మూడు గ్రామాల తరుపున.బిజెవైయం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి అక్కేనపల్లి సైదులు తెలిపినారు

# రైల్వే అండర్ పాస్ వద్ద వర్షపు నీటి సమస్యను పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య




**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 14:** రామన్నపేట -కొమ్మాయిగూడెం అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి వద్ద వర్షం వచ్చినప్పుడు ప్రయాకులకు ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం స్థానిక రైల్వే స్టేషన్లో ఎస్ఎస్ కు వినతి పత్రం అందించడం జరిగిందిఈ సందర్భంగా మాట్లాడుతూ రైల్వే అండర్ పాస్ ముందు చూపు ప్రణాళిక లేకుండా నిర్మించడంతో వర్షం పడిన ప్రతీసారి ప్రయాణాలు స్తంభించిపోతున్నాయి. నిత్యం వందలాది వాహనాలు హైదరాబాద్ వెళ్ళడానికి ఈ రహదారే ప్రధానం వర్షపు నీరు రావడంతో నిత్యం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పాడాల్సి వస్తుందని వెంటనే రైల్వే అధికారులు చొరవ చూపి సమస్య పరిష్కరించి నీటిని తొలగించాలని అన్నారు. లేని పక్షంలో ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, నాయకులు ఎర్ర కాటమయ్య, అంతటి సత్తయ్య, గుణగంటి మల్లేశం, శానగొండ రాము, ఆవనగంటి శేఖర్, ఆకిటి మల్లేశం, ఆకిటి శ్రీను, జల్లెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# డిజిపి శివధర్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం రోజున తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి) బి. శివధర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కారం చేశారు.అలాగే యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రసాదం అందజేయడం జరిగింది.

# ఘనంగా పూస బాలకిషన్ జన్మదిన వేడుకలు







**తొలి అక్షరం/రామన్నపేటఅక్టోబర్ 14:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పూస బాలకిషన్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకకు హజరై కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో రామన్నపేట కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి మదర్ డేరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి బత్తుల కృష్ణ గుత్తా నర్సిరెడ్డి రామని రమేష్ గోదాసు పృధ్విరాజ్ పెద్దబోయిన వెంకటేశం కేశ సందీప్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన అధికారులు

**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 14:** రామన్నపేట మండల వ్యాప్తంగా వర్షానికి తడిసిన ధాన్యం పరిశీలనకు యాదాద్రి భువనగిరి జిల్లా రోజా పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దారు బాలమణి ముని పంపుల పల్లివాడ సెంటర్లు సందర్శించినారు. తడిచిన ధాన్యం కొంత ఆరబెట్టుకోమని తెలుపుతూ, అట్టి ధాన్యాన్ని కూడాతీసుకుంటామని తెలిపినారు. హరిహరపుత్ర రైస్ మిల్లు సాయి పరిశీలించినారు . వారి వెంట లాల్ బహదూర్ తహసిల్దార్ రామన్నపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్ , గ్రామ పాలన అధికారులు, పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీ ఖాన్ , ఏఈఓ లు, ఐకెపి, పిఎసిఎస్, ఎఫ్ పి ఓ సెంటర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.



# కార్యకర్తల సమస్యలపై ఏఐసీసీ పరిశీలకురాలితో చర్చించిన పత్తి కుమార్





## • మేడ్చల్ జిల్లాలో ఎస్సీ సెల్ నాయకుల సమావేశం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),అక్టోబర్14:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు కీలక సమావేశం నిర్వహించారు.సంగతన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాకు విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకురాలు అంజలి నింబాల్కర్ ని వీరు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పత్తి కుమార్ మేడ్చల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిశీలకురాలి దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, రాబోయే రోజుల్లో ప్రభుత్వం తరపున ప్రజల కోసం అమలు చేయాల్సిన పథకాలు,పూర్తి చేయాల్సిన అభివృద్ధి పనులపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో ఎస్సీ సెల్ క్రియాశీలక పాత్ర, సంస్థాగత బలోపేతం కోసం తీసుకోవాల్సిన చర్యల గురించి కూడా ఈ సమావేశంలో ప్రస్తావించారు. పరిశీలకురాలు అంజలి నింబాల్కర్ ఈ సమస్యలు మరియు సూచనలను సావధానంగా విన్నారు. ఈ కార్యక్రమంలో మధు మోహన్, పిజి సుదర్శన్, కావాలి చంద్రయ్య, వెంకటేష్, మురళి, గండి సునీత, మహేష్, ప్రేమ్ కుమార్, మహేష్, దాస్ వంటి కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

# పుట్టపర్తికి సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన టీజీఎస్ఆర్టీసీ

- భక్తుల సౌకర్యార్థం తొర్రూరు నుండి పుట్టపర్తికి ప్రత్యేక బస్సు ఏర్పాటు

- తొర్రూరు డిపో మేనేజర్ వి.పద్మావతి





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),అక్టోబర్14:** పుట్టపర్తిలో జరగనున్న సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ తొర్రూరు డిపో నుండి పుట్టపర్తికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. ఈ మేరకు తొర్రూరు డిపో మేనేజర్ వి.పద్మావతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సు ఈ నెల అక్టోబర్ 22న మధ్యాహ్నం 3 గంటలకు తొర్రూరు నుండి బయలుదేరి,మరుసటి రోజు అక్టోబర్ 23న ఉదయం 4 గంటలకు పుట్టపర్తి చేరుకుంటుందని షెడ్యూల్‌ను వివరించారు. ఉత్సవాల్లో పాల్గొన్న అనంతరం అదే రోజు సాయంత్రం 6 గంటలకు పుట్టపర్తి నుండి తిరుగు ప్రయాణమై అక్టోబర్ 24న ఉదయం 8 గంటలకు తొర్రూరు చేరుకుంటుందని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సర్వీస్‌లో ఒక్కో టికెట్ ధరను రూ. 2500 గా నిర్ణయించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. భోజనము, ఇతర ఖర్చులు ప్రయాణికులే భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆసక్తి గల భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ మరిన్ని వివరాల కోసం 8074474984, 7032182456, 9959226053 నంబర్లను సంప్రదించవచ్చని డిపో మేనేజర్ వి.పద్మావతి తెలియజేశారు.


## కబడ్డీ కోర్టులో విక్రమ్ తనయుడు..

# ఆసక్తి రేపుతున్న 'బైసన్' ట్రైలర్




తమిళ స్టార్ హీరో చియాన్ విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ కథానాయకుడిగా, సంచలన దర్శకుడు మారి సెల్వరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'బైసన్'. 'కర్ణన్', 'మామన్నన్' వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మారి సెల్వరాజ్ నుంచి వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 17న తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సినిమా ట్రైలర్‌ను విడుదల చేసింది.తాజాగా విడుదలైన ట్రైలర్ చూస్తే, ఈ సినిమా కబడ్డీ క్రీడా నేపథ్యంలో సాగే ఒక పవర్‌ఫుల్ డ్రామా అని స్పష్టమవుతోంది. 1980ల నాటి తమిళ గ్రామీణ వాతావరణంలో ఈ కథను చూపించనున్నారు. ఒక కబడ్డీ ఆటగాడి జీవితంలోని సంఘర్షణ, సమాజంలో అణగారిన వర్గాలు ఎదుర్కొనే వివక్ష, దానిపై వారు చేసే తిరుగుబాటు వంటి అంశాలను మారి సెల్వరాజ్ తనదైన వాస్తవిక శైలిలో కళ్లకు కట్టనున్నట్లు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. ధ్రువ్ విక్రమ్ ఈ చిత్రంలో ఓ పల్లెటూరి కబడ్డీ ఆటగాడిగా శక్తిమంతమైన పాత్రలో కనిపించబోతున్నాడు.ఈ సినిమాలో ధ్రువ్ విక్రమ్ సరసన అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. లాల్, పశుపతి, రజిషా విజయన్, అమీర్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. కబడ్డీ ఆటతో పాటు సామాజిక అంశాలను జోడించి మారి సెల్వరాజ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి.

# 'కె ర్యాంప్' తో కామ్నా జెత్మలానీ సెకండ్ ఇన్నింగ్స్



ఒకప్పుడు తెలుగు తెరపై తన గ్లామర్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్న ముంబై భామ కామ్నా జెత్మలానీ సుమారు 12 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టాలీవుడ్‌లోకి పునరాగమనం చేస్తున్నారు. యువ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం 'కె ర్యాంప్' ద్వారా ఆమె తన సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించబోతున్నారు. జెనీలియా, భూమిక, లయ వంటి సీనియర్ హీరోయిన్లు తిరిగి సినిమాల్లోకి వస్తున్న ట్రెండ్‌లో ఇప్పుడు కామ్నా కూడా చేరారు. ఈ వార్త ఆమె అభిమానులకు, సినీ ప్రియులకు ఆసక్తిని కలిగిస్తోంది.2005లో 'ప్రేమికులు' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమైన కామ్నా జెత్మలానీ, గోపీచంద్‌తో కలిసి నటించిన 'రణం' చిత్రంతో ఒక్కసారిగా స్టార్‌డమ్ సంపాదించుకున్నారు. ఆ సినిమా విజయం తర్వాత ఆమెకు యువతలో మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఆ తర్వాత 'కింగ్', 'సైనికుడు' వంటి కొన్ని చిత్రాల్లో కనిపించినప్పటికీ, ఆమె కెరీర్ ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదు. చివరగా 2013లో విడుదలైన 'శ్రీ జగద్గురు ఆదిశంకర' చిత్రంలో ఆమె వెండితెరపై కనిపించారు. అప్పటి నుంచి సినిమాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు.తన కెరీర్ నెమ్మదించిన సమయంలో, కామ్నా జెత్మలానీ తన వ్యక్తిగత జీవితంపై దృష్టి పెట్టారు. 2014 ఆగస్టు 11న బెంగళూరుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సూరజ్ నాగ్‌పాల్‌ను ఆమె వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత సినిమా అవకాశాలు తగ్గుతాయనే ఉద్దేశంతో ఆమె తన వివాహ విషయాన్ని కొంతకాలం గోప్యంగా ఉంచినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. వివాహం తర్వాత పూర్తిగా నటనకు దూరమైన ఆమె, ఇన్నేళ్ల తర్వాత మళ్లీ 'కె ర్యాంప్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ చిత్రంలో ఆమె పాత్ర ఎలా ఉండబోతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.


జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న 'కె ర్యాంప్' చిత్రాన్ని రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం సరసన యుక్తి తరేజ హీరోయిన్‌గా నటిస్తుండగా, చైతన్ భరద్వాజ్ సంగీతం సమకూరుస్తున్నారు. చిత్ర బృందం ఈ సినిమాను దీపావళి పండుగ కానుకగా అక్టోబర్ 18న థియేటర్లలో విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

# సెల్ఫీ ఫోజులతో పిచ్చెక్కిస్తున్న ఖుషీ



సోషల్ మీడియా వాడకం బాగా పెరిగిపోయిన తర్వాత హీరోయిన్లు, సెలబ్రిటీల వారసులు ఒకరి తర్వాత ఒకరు ఫోటోలు షేర్ చేస్తూ పాపులారిటీ అవుతున్నారు. అటు సినిమాల ద్వారా ఇటు పలు ప్రకటనల ద్వారా తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలి అంటే ఇప్పుడు సోషల్ మీడియా అతిపెద్ద వేదికగా అవతరించింది. అందుకే సమయం, సందర్భం లేకపోయినా తమ గ్లామర్ ను వలకబోస్తూ.. ఫోటోలు షేర్ చేస్తూ అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మరో స్టార్ కిడ్ కూడా తన అందాలతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఆమె ఎవరో కాదు అందాల తార దివంగత నటీమణి శ్రీదేవి చిన్న కూతురు ఖుషీ కపూర్. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో దర్శనం ఇచ్చే ఈ చిన్నది తాజాగా సెల్ఫీ ఫోజులతో అభిమానులను ఆకట్టుకుంది. ముత్యాలతో డిజైన్ చేసిన లైట్ పింక్ నెట్టెడ్ శారీ ధరించిన ఈమె అందాలు చూపిస్తూ అభిమానులను ఆకట్టుకుంది. తాజాగా ఖుషీ కపూర్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. %యాశ్రీంశీ =ము౦% – మీసాల పిల్లతో అదరగొట్టిన మెగాస్టార్ ఇకపోతే ఖుషీ కపూర్ షేర్ చేసిన ఈ ఫోటోలకు ఈమె సోదరీ ప్రముఖ స్టార్ హీరోయిన్ జాన్వీ కపూర్ లైక్ చేసింది. అలాగే అభిమానులు, ఫాలోవర్స్, స్టార్ సెలబ్రిటీలు కూడా లైక్ షేర్ చేస్తూ ఖుషీ కపూర్ పాపులారిటీకి దోహదపడుతున్నారు. ఖుషీ కపూర్ విషయానికి వస్తే.. 2000 సంవత్సరం నవంబర్ 5న మహారాష్ట్రలోని ముంబైలో శ్రీదేవి, బోనీ కపూర్ దంపతులకు రెండవ సంతానంగా జన్మించింది. ఈమె ముంబైలోనే ధీరుబాయ్ అంబానీ స్కూల్లో తన విద్యాభ్యాసం పూర్తి చేసింది.

# అప్పట్లో నిహారిక, విష్వక్ సేన్.. హల్‌చల్ చేస్తున్న వీడియో..



మెగా డాటర్, నిర్మాత నిహారిక కొణిదెల, యువ హీరో విష్వక్ సేన్‌కు సంబంధించిన ఓ పాత వీడియో ఇప్పుడు సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఎప్పటిదో తెలియని ఈ వీడియోలో వీరిద్దరూ చాలా సరదాగా, సిగ్గుపడుతూ కనిపించడంతో నెటిజన్ల మధ్య ఆసక్తికరమైన చర్చ మొదలైంది.ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోలో ఒక గోడ పక్కన నిల్చున్న నిహారిక, విష్వక్ ఒకరినొకరు చూసుకుని ముసిముసిగా నవ్వుకుంటున్నారు. నిహారిక సరదాగా విష్వక్‌కు గిలిగింతలు పెట్టడం, దానికి అతను సిగ్గుతో నవ్వడం వంటి దృశ్యాలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ వీడియో చూసిన నెటిజన్లు, "ఇది ఏ సినిమాలోనిది?", "వీరిద్దరూ ఎప్పుడు కలిశారు?" అంటూ రకరకాలుగా కామెంట్లు పెడుతున్నారు. ఇది వారిద్దరూ కాలేజీ రోజుల్లో కలిసి నటించిన ఏదైనా షార్ట్ ఫిల్మ్ అయి ఉండవచ్చని చాలామంది అభిప్రాయపడుతున్నారు. యాంకర్‌గా కెరీర్ ప్రారంభించిన నిహారిక, 'ఒక మనసు' చిత్రంతో హీరోయిన్‌గా పరిచయమయ్యారు. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో నటించినా నటిగా ఆశించిన విజయం దక్కలేదు. దీంతో ఆమె నిర్మాతగా మారి తన అభిరుచిని చాటుకున్నారు. 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రం ఘన విజయం సాధించడంతో నిర్మాతగా ఆమె పేరు ఇండస్ట్రీలో మార్మోగిపోయింది. ప్రస్తుతం నటనకు కాస్త విరామం ఇచ్చి, నిర్మాతగా కొత్త ప్రాజెక్టులపైనే పూర్తి దృష్టి సారిస్తున్నారు. ఇలాంటి సమయంలో విష్వక్ సేన్‌తో ఉన్న ఈ పాత వీడియో బయటకు రావడంతో వీరిద్దరి జోడీ గురించి మళ్లీ చర్చ మొదలైంది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ చాలా సహజంగా ఉందని, కలిసి ఒక సినిమా చేస్తే బాగుంటుందని పలువురు నెటిజన్లు కోరుకుంటున్నారు. అయితే, నిహారిక మాత్రం ప్రస్తుతం తన పూర్తి ఫోకస్‌ను ప్రొడక్షన్‌పైనే పెట్టినట్లు తెలుస్తోంది.